ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

సోమవారం 9 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 1 PM

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, ప్రజాస్వరం**

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు దర్శించుకొన్నారు. హీరోయిన్ శ్రీలీల, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, సింగర్స్ శ్రీ కృష్ణ, సాహితీ చాగంటి, శ్రుతి రంజని, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.







# గత పాలనలో కరీంనగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదు : పొన్నం

**కరీంనగర్, ప్రజాస్వరం**

గత పాలనలో కరీంనగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బకాయిలను మా ప్రభుత్వం కడుతోందని తెలిపారు. అవినీతి మయంగా మారిన కరీంనగర్ మున్సిపాలిటీని కాంగ్రెస్ హయాంలో నీతిమయంగా పరిపాలన అందిస్తామని మాట ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ గెలిస్తే సీఎం పదవి పోతుందా?

**మొత్తం పురపాలికలు కాంగ్రెస్‌కే దక్కాలనే రాజకీయ దురుద్దేశంతోనే పొత్తులు కుదరనీయలేదు**

**పొంగులేటితోనే సీఎంకు పదవి ముప్పు: నారాయణ**

ఏదులాపురం , ప్రజాస్వరం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవి ముప్పు ఏర్పడితే అది రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వల్లే జరుగుతుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ విమర్శించారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ఆయన సీపీఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. 'జాతీయ స్థాయిలో ఉన్న పొత్తులను కాదని కాంగ్రెస్ ఒంటెత్తు పోకడలకు పాల్పడిందన్నారు.. ఐదేళ్ల క్రితం పొంగులేటి ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోవాలన్నారు.. పార్టీలు మారే నాయకులకు ప్రజల్లో గుర్తింపు ఉండదన్నారు.. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టులకు కంచుకోట అని, కమ్యూనిస్టులు తల్లిపాల వంటివారని అన్నారు. తల్లి పాలకు, డబ్బా పాలకు మధ్య ఈ పోటీ జరుగుతోందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ గెలిస్తే ముఖ్యమంత్రి పదవి పోతుందా? మొత్తం పురపాలికలు కాంగ్రెస్‌కే దక్కాలనే రాజకీయ దురుద్దేశంతోనే పొత్తులు కుదరనీయలేదన్నారు. సమస్యలు పరిష్కరించే వారికే ప్రజలు ఓటేయాలి' అని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎంఐఎం రహస్య సమావేశం

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ , ప్రజాస్వరం**

కరీంనగర్ ప్రచార ర్యాలీలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిన్న కాంగ్రెస్, ఎంఐఎం రహస్య సమావేశం పెట్టుకున్నాయన్నారు.
50 సీట్లలో బీజేపీ గెలువబోతోందని తెలిసి రూ.100 కోట్లతో ఓట్లను కొనేందుకు సిద్ధమయ్యారన్నారు. కరీంనగర్ ప్రజలారా.. ఈ రెండ్రోజులు బీజేపీకి సమయం ఇవ్వండన్నారు. కాంగ్రెస్, ఎంఐఎంలకు ఒక్క సీటు కూడా రానివ్వకుండా చిత్తు చేయండని తెలిపారు. కరీంనగర్ కు రక్షణ కవచంగా మారుతానన్నారు.





# బీఆర్ఎస్-కాంగ్రెస్ రెండూ ఒకటే

**బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు**

హైదరాబాద్, ప్రజాస్వరం

బీఆర్ఎస్–కాంగ్రెస్ రెండూ ఒకటేనని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎలా అయితే రక్షించిందో అలాగే ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిన్న ఫోరెన్సిక్ ల్యాబ్ లో జరిగిన అగ్ని ప్రమాదమే దీనికి నిదర్శనం అని అన్నారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలని కోరుతున్నారు.

# పెట్టుబడులపై తెలంగాణ కీలక నిర్ణయం

**హైదరాబాద్, ప్రజాస్వరం**

పెట్టుబడుల గ్రౌండింగ్ వేగవంతం చేసేందుకు తెలంగాణ కీలక నిర్ణయం తీసుకొంది. రాష్ట్రానికి రెండేండ్లలోనే రికార్డు స్థాయిలో రూ.8.81 లక్షల కోట్ల పెట్టుబడులు కోసం వచ్చేందుకు ఆయా సంస్థలు, శాఖలను సమన్వయం చేసి పర్యవేక్షించేందుకు రియల్ టైమ్ డ్యాష్ బోర్డు రూపకల్పన చేసింది. ప్రతి శాఖలో సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ అధికారిని నియమించాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు.




# రూ.7 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**సంగారెడ్డి, ప్రజాస్వరం**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చక్రపురి కాలనీలో ఉన్న 1253.8 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా కాపాడింది. దీని విలువ రూ. 7 కోట్ల విలువ ఉంటుందని అంచనా వేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, పార్కు చుట్టూ ఫెన్సింగ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు కాలనీవాసులు చేశారు.

# ఏపీలో మళ్లీ బర్డ్ ఫ్లూ కలకలం

**28 వేల కోళ్లుమృత్యువాత**

**అమరావతి(ఆంధ్ర)**

ఏపీలో మళ్లీ బర్ ఫ్లూ కలకలం రేపింది. చిత్తూరు జిల్లా పరిధిలోని సదుం మండలంలో వైరస్ పంజా విసిరింది. దాంతో దాదాపు 28 వేల కోళ్లు మృతిచెందాయి. మూడు కోళ్ల ఫారాలను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.



# కూకట్‌పల్లిలో దారుణం

కూకట్ పల్లి, ప్రజాస్వరం

కూకట్ పల్లిలో దారుణం జరిగింది. మాంజా దారం తెగి ట్రాన్స్‌ఫార్మర్ మీద పతంగి పడింది. పతంగి తీసుకునే క్రమంలో బాలుడు రాహుల్‌కి విద్యుత్ షాక్‌కు గురు బాలుడి పరిసితి విషమం.. ఆస్పత్రికి తరలించారు.



# ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చేలాచేయండి

**నేతలతో సీఎం రేవంత్**

**ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్**

హైదరాబాద్, ప్రజాస్వరం

ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి న్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు.

